


# మన దునియా




RNI Number
TELTEL/2023/85680


మన అక్షరం - మన ప్రపంచం







సంపుటి : 3 | సంచిక : 253 | మే 11 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



AKUNURI MURALI,
IAS (Retd)
Chairperson
Telangana Education Commission

3rd Floor, Rajiv Vidya Mission Building,
SCERT Compound, Basheerbagh,
Hyderabad-500 001.
Tel.: (0) 040-29551536
E-mail:tectelangana@gmail.com

Lr. No.285/TEC/2026 Dt: 04/05/2026

Dear Giridhar garu,

Sub: Telangana Education Commission - Restriction on Use of School Buses for Non-Educational Purposes – Reg.

@@@

It has come to the notice of the Telangana Education Commission that Telangana Public School buses are being used for purposes other than student transportation, including for weddings and other non-educational activities.

In this regard, you are hereby instructed that Telangana Public School buses must be used strictly and exclusively for the purpose of picking up and dropping students to and from school and occasionally for official educational study visits. Under no circumstances should these vehicles be utilized for private, commercial, or any non-educational purposes.

Such misuse not only violates established norms but also raises concerns regarding safety, accountability, and proper utilization of public resources. You are requested to ensure strict compliance with this directive and to take necessary measures to prevent any recurrence of such practices.

Sincerely

AKUNURI MURALI
IAS (Retd.)
Chairperson
Telangana Education Commission

To.
Shri. S. Giridhar
Head of the School – Arutla TPS
Government of Telangana

## తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఆదేశాలు బేఖాతర్

# మన దునియా వరుస కథనాలకు కదిలిన జిల్లా యంత్రాంగం!

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృత తనిఖీలు
- ఆర్టీవో అధికారుల దాడులు
- ప్రైవేట్ స్కూల్ బస్సు సీజ్




### తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ స్పష్టమైన ఆదేశాలు

- పాఠశాల బస్సులను కేవలం విద్యార్థుల రవాణా, విద్యా సంబంధిత టూర్లు, బోటానికల్ టూర్లు, ఎక్స్‌కర్షన్లకే పరిమితం చేయాలి.
- పెళ్లిళ్లు, ప్రైవేట్ కార్యక్రమాలు లేదా వాణిజ్య అవసరాలకు వినియోగించడం నిషిద్ధం.

### ఆర్టీవో అధికారుల చర్యలు

- సందిపేట్ మండలం ఆంధ్రనగర్ గ్రామ శివారులో నిర్మల్ జిల్లాకు చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సు వివాహ శుభకార్యానికి వినియోగిస్తున్నట్లు గుర్తింపు.
- ఆర్టీవో అధికారులు వెంటనే బస్సును సీజ్ చేశారు.
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

బస్సు సీజ్




### ఈ బస్సులను ఎందుకు ఉపయోగించకూడదు?

- విద్యార్థుల భద్రతకు భంగం
- విద్యా వనరుల దుర్వినియోగం
- ప్రజా ధనం వృథా
- చట్టపరమైన చర్యలు తప్పవు

**ప్రైవేట్ స్కూల్ బస్సులను విద్యార్థుల ప్రయోజనాలకే పరిమితం చేయాలి.. నిబంధనలు పాటిద్దాం.. పిల్లల భవిష్యత్తును కాపాడుదాం!**

**మన దునియా,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి,మే10.**

తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ స్కూల్ బస్సులను శుభకార్యాలకు వినియోగిస్తున్న ఘటనలపై "మన దునియా" వరుస కథనాలు వెలువడడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆర్టీఏ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఆంధ్రనగర్ గ్రామ శివారులో నిర్మల్ జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు వివాహ శుభకార్యానికి వినియోగిస్తున్నట్లు గుర్తించిన ఆర్టీఏ అధికారులు బస్సును సీజ్ చేశారు. వాహనాల తనిఖీలో భాగంగా ఎంవీఐ శ్రీకాంత్ మాట్లాడుతూ, నిబంధనలు ఉల్లంఘించిన నేపథ్యంలో బస్సును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

శుభకార్యాలకు స్కూల్ బస్సులు నిషేధం

తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ స్పష్టమైన ఆదేశాలు

తెలంగాణలో ప్రైవేట్ పాఠశాల బస్సుల వినియోగంపై ఎడ్యుకేషన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల బస్సులను కేవలం విద్యార్థుల రవాణా, విద్యా సంబంధిత టూర్లు, బొటానికల్

(మిగతా 2వ పేజీలో..)

# సీఎంగా విజయ్ సంచలన నిర్ణయాలు..

**మూడు పథకాలపై సంతకాలు..**

**200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం**

**మహిళా భద్రతపై రెండో సంతకం**

**డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఈగల్ తరహా వ్యవస్థపై విజయ్ మూడో సంతకం**

**మన దునియా,తమిళనాడు,చెన్నై:మే 10**

చెన్నై: తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సీఎంగా విజయ్ సంచలన నిర్ణయాలు

(మిగతా 2వ పేజీలో..)




# తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకారం కావాలి: సీఎం రేవంత్

**మన దునియా హైదరాబాద్ మే 10**

రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో 2047 పాలసీ డాక్యుమెంట్ రూపొందించామని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి




# విజయ్ ప్రమాణస్వీకారం.. వారసులు ఎక్కడ

**మన దునియా,తమిళనాడు: మే 10**

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. మే 4న వెలువడిన ఫలితాల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ 108 సీట్లు గెలుచుకుని సంచలనం సృష్టించారు. ఎన్నో సవాళ్లు, మరెన్నో రాజకీయ సమీకరణాల మధ్య ఎట్టకేలకు మే 10న ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ఈ అపురూప ఘట్టంలో అందరి కళ్లూ విజయ్ కుటుంబం కోసం వెతికాయి. కానీ, అక్కడ కనిపించిన దృశ్యాలు




(మిగతా 2వ పేజీలో..)

# తెలంగాణ అభివృద్ధికి వేల కోట్లు ఇస్తున్నాం : ప్రధాని నరేంద్ర మోడీ!

మన దునియా,హైదరాబాద్:మే 10

దేశ అభివృద్ధిలో హైదరాబాద్, కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ, అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హైదరా బాద్ పర్యటన సంద ర్భంగా హెచ్ఐసీసీలో 9.500 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపనలు ప్రారం భోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ లో అనేక పెద్ద ప్రాజెక్టులు ఇక్కడ పురుడు పోసుకుం టున్నాయనిఅన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, రాజకీయాలు మాట్లాడబోనని అంటున్నారని నేను కూడా రాజకీయాలు మాట్లాడడం లేదని ప్రధాని అన్నారు. తెలంగాణకు వేలకోట్ల నిధులు ఇస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదని ఆయ న వ్యాఖ్యానించారు.పదేళ్లలో గుజరాత్ కు ఎంత ఇచ్చామో తెలంగాణ కూడా అంతే

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# సీఎంగా విజయ్ సంచలన నిర్ణయాలు..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నారు. అతి ముఖ్యమైన మూడు పథకాలపై సంతకాలు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం చేశారు విజయ్. మహిళా భద్రతపై రెండో సంతకం చేశారు. దీని ద్వారా మహిళల భద్రత కోసం షీటీమ్స్ తరహాలో ప్రత్యేక నిఘా విభాగం ఏర్పాటు చేయనున్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఈగల్ తరహా వ్యవస్థపై విజయ్ మూడో సంతకం చేశారు.

**విజయ్ వీడియో వైరల్..**

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం, పథకాలపై సంతకాల అనంతరం విజయ్ తన ఫోన్‌లో ఓ వీడియో చిత్రీకరించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, టీవీకే నాయకులు, మద్దతుదారులను స్వయంగా వీడియో తీశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులనూ తన సెల్ ఫోన్‌లో బంధించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్‌గా మారింది..

# తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఆదేశాలు బేఖాతర్

(మొదటి పేజీ తరువాయి)

టూర్స్, ఎక్స్కర్షన్లకే పరిమితం చేయాలని కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి స్పష్టం చేశారు. పెళ్లిళ్లు, ప్రైవేట్ కార్యక్రమాలు లేదా వాణిజ్య అవసరాలకు స్కూల్ బస్సులను వినియోగించడం పూర్తిగా నిషేధమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అనేక చోట్ల ఈ నిబంధనలు బేఖాతర్ అవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం బాన్సువాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్ద వివాహ కార్యక్రమానికి ప్రైవేట్ స్కూల్ బస్సులను వినియోగిస్తున్న దృశ్యాలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుని, స్కూల్ బస్సులను ఇతర అవసరాలకు వినియోగించకుండా నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విజయ్ ప్రమాణస్వీకారం.. వారసులు ఎక్కడ

(మొదటి పేజీ తరువాయి)

అభిమానులను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సినీ రంగంతో పాటు, రాజకీయ ప్రతినిథులు భారీగా హాజరయ్యారు. ముఖ్యంగా స్టార్ హీరోయిన్ త్రిష అక్కడ చేసిన సందడి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ శుభకార్యంలో విజయ్ మొదటి భార్య సంగీత ఎక్కడా కనిపించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కేవలం భార్య మాత్రమే కాదు, కొడుకు జాసన్ సంజయ్, కూతురు దివ్య సాషా కూడా ఈ వేడుకకు దూరంగా ఉండడం గమనార్హం. ఒక స్టార్ హీరో కొడుకుగా కంటే, ఒక ముఖ్యమంత్రి వారసుడిగా జాసన్ సంజయ్ తండ్రి గెలుపుపై సోషల్ మీడియాలో కనీసం ఒక్క పోస్ట్ కూడా పెట్టకపోవడం అభిమానులను ఇబ్బందికి గురిచేస్తోంది. విజయ్ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి ఈ ప్రమాణ స్వీకారం వరకు వారసులెవరూ తండ్రి పక్కన నిలబడకపోవడం ఒక చేదు జ్ఞాపకమే అని చెప్పాలి. తెలుగు సినిమావిజయ్ రాజకీయాల్లో బిజీగా ఉంటే, ఆయన కొడుకు జాసన్ సంజయ్ మాత్రం వెండితెర వెనుక తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. హీరోగా ఎంట్రీ ఇస్తాడని అందరూ ఆశించినా, తండ్రికి భిన్నంగా మెగాఫోన్ పట్టుకున్నాడు జాసన్. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్‌తో సిగ్మా అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యిందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని సమాచారం. తండ్రి సీఎంగా చరిత్ర సృష్టిస్తే, కొడుకు దర్శకుడిగా ఏ స్థాయిలో మెప్పిస్తాడో చూడాలి. విజయ్ రాజకీయాల్లో ఒక యుద్ధాన్ని గెలిచి సీఎం కుర్చీని దక్కించుకున్నారు. కానీ, ఈ గెలుపు ఉత్సాహంలో ఆయన కుటుంబం కలిసి లేకపోవడం అభిమానులకు మింగుడుపడడం లేదు. వ్యక్తిగత జీవితంలో వివాదాలు ఎలా ఉన్నా, ఒక రాష్ట్రానికి సారథిగా విజయ్ ఎలాంటి పాలన అందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది..

# మాతృ దినోత్సవం

అమ్మ అన్న పదం అద్భుతం... అమ్మకి అద్భుతం మన జీవితం. కనిపించని దేవుడైన కనిపించిన నీ తర్వాతే అమ్మ!!బిడ్డల భవిష్యత్తు కోసం నిత్యం శ్రమిస్తూ వాళ్ళ ఆనందంలోనే తమ సంతోషాన్ని చూసుకునే మాతృ మూర్తి అమ్మకు వందనం అభివందనం. అమ్మ అంటే అనురాగం , ఓ ఆత్మీయత పిల్లల ప్రతి పనిలో చేయూతనిచ్చే నిరంతర స్వప్నికురాలు అమ్మ ప్రతి అమ్మ ప్రేమ అనురాగం ఆత్మీయత కలబోసి కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎలాంటి స్వార్థాన్ని కోరకుండా నిస్వార్థంగా ప్రేమించేది అమ్మ అమ్మ అనే అర్థానికి అంతులేని ప్రేమ కథ అమ్మ మాతృ దినోత్సవం సందర్భంగా మాతృ మూర్తులందరికీ అంతర్జాతీయ మాతృ దినోత్సవ శు



భాకాంక్షలు తెలియజేసిన సామాజికవేత ఎం. శ్రీనివాస్ కుమార్.

# తెలంగాణ అభివృద్ధికి వేల కోట్లు ఇస్తున్నాం : ప్రధాని నరేంద్ర మోడీ!

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తామని, కాకపోతే మీరు మాతో కలిసి రావాలని, ఆయన పిలుపుని చ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఘనంగా సత్కరించారు. అనంతరం.. మోదీకి వెండి నంది విగ్రహాన్ని బహుకరించారు. కాగా..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, శ్రీరాముడి ప్రతిమను మోదీకి బహూకరించారు. తెలంగాణలో మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామికా భివృద్ధి, రవాణా, ఆరో గ్య రంగాల పురోగతికి సంబంధించి సుమారు రూ.9,500 కోట్ల విలువైన పలు అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం సహా మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో రూ.3,180 కోట్లతో చేపట్టే రహదారి పనులు, రూ.2,360 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఉన్నాయి. రూ.610 కోట్లతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్ కు శ్రీకారం చుట్టిన మోదీ.. రూ.1,243 కోట్లతో కాజీపేట– విజయవాడ ట్రిపులింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం రూ.1,700 కోట్లతో నిర్మించిన పీఎం మిత్ర మెగా టెక్స్ టైల్ పార్క్ ప్రారంభత్స వంలో పాల్గొన్న ప్రధాని.. రూ.300 కోట్లతో నిర్మించిన రైలు అండర్ రైల్ బైపాస్ లైన్‌నూ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. ప్రధాని నరేంద్ర మోడీ ప్రణాళిక వికాసిత్, భారత్ తో కలిసి నడుస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ 3% శాతం వాటా కలిగి ఉంది, దేశ జీడీపీకి తెలంగాణ ఐదు శాతం వాటా ఇస్తుంది.. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకనామీని తెలంగాణ సాధిస్తుందన్నారు. ప్రధాని మోడీ, ఆశీర్వాదం ఉంటే తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. తెలంగాణ లో పెండింగ్ ప్రాజెక్టుల పై ప్రధాని మోడీ, ప్రత్యే క దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర కిషన్ రెడ్డి, తదితర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను వదిలేశారు కిరాణా షాపును పట్టారు





**జోరుగా బెల్టు షాపుల సిండికేట్ దందా**

**సిండికేట్ దందా పై ఎక్సైజ్ అధికారుల మౌనం ఎందుకో ?**

**బ్లూ ప్రింట్ కు విరుద్ధంగా వైన్స్ ప్రక్కన అక్రమంగా షెడ్డు నిర్మాణం**

**మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు**

**మన దునియా ,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:మే10**

నిజామాబాద్ జిల్లా మోపాల్,మండల కేంద్రంలో బెల్టు షాపుల సిండికేట్ దందా జోరుగా కొనసాగుతుంది. కేవలం మోపాల్ మండలం మొత్తంలో బెల్ట్ షాప్స్ కిరాణా షాప్స్ లలో మద్యం ఏరులై పారుతుంది. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు మద్యం విక్రయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు గ్రామస్తులు బెల్ట్ షాప్ నిరువాకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలోని టెన్ టూ టెన్ లిక్కర్ వైన్స్ షాపు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తూ అక్రమ లాభాలను అర్జిస్తున్నారు. ఒక్కో క్వాటర్ బాటిల్, ఒక్కో బీరు బాటిల్ పై ఎమ్మార్పీ ధరల కంటే 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. అదేవిధంగా బ్లూ ప్రింట్ లో ఉన్న ఆధారంగా పర్మిట్ రూమ్ కొనసాగాల్సి ఉండగా, బ్లూ ప్రింట్ కు విరుద్ధంగా వైన్స్ ప్రక్కన అక్రమంగా షెడ్డు ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం వైన్స్ షాపుల యజమానుల పై, బెల్టు షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోకుండా మౌనం ఎందుకోనని పలువురు ప్రశ్నించుకుంటున్నారు. ఈ మద్యం దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా మామూళ్ళ మత్తులో మునిగి తెలుతున్నారనే ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఇటీవల మండలంలో ఎక్సైజ్ అధికారులు అనుమానం ఉన్న బెల్టుషాపుల్లో తనిఖీలు చేశారు. మండలంలోని వైన్స్ లోనే మద్యం కొనుగోలు చేయాలని, లేదంటే సీజ్ చేస్తామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించినట్లు తెలిసింది. మండల కేంద్రంలో వైన్స్ నిర్వాహకులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూన్నారని, బెల్ట్ షాపులను ఆశ్రయించడం వల్ల ఒక మద్యం బాటిల్ పై రూ. 10 నుంచి రూ 20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియుల నుంచి ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. మండలంలో ఉన్న వైన్స్ షాపు సిండికేట్ అయ్యి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ప్రియుల జేబులను ఖాళీ చేస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.



వైన్స్, బెల్టు షాపుల పై ఎక్సైజ్ అధికారుల మౌనం..

మండల కేంద్రంలో వైన్స్ యజమానుల సిండికేట్ వ్యాపారాన్ని చూస్తూ కూడా ఎక్సైజ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే అధిక ధరలకు మద్యం అమ్మకాల విషయంలో సీరియస్ గా ఉండాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణను, అధిక ధరలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఎక్సైజ్ శాఖ వివరణ:

ఎక్సైజ్ శాఖ హెచ్‌ఎచ్‌ఓ స్వప్న మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఎక్కడైనా మద్యం వైన్స్ షాపులో కానీ బెల్ట్ షాపుల్లో కానీ విక్రయిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వండి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. మద్యం షాపులపై ఫిర్యాదులు అందుతున్నాయి. కచ్చితంగా మద్యం చిన్నారులచే విక్రయించే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం. అన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకారం కావాలి: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధిపై ప్రపోజల్స్ రూపొందించామని.. రెండు గంటల సమయం వెచ్చించి స్పెషల్ రివ్యూ చేయాలని ప్రధాని మోదీని కోరారు. తమ ప్రపోజల్స్‌కి ప్రధాని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మోదీ తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తారని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ చెబుతుంటారని పేర్కొన్నారు. మోదీ పెద్ద మనసుతో తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దేశం గురించి చర్చ వచ్చినపుడు తాము రాజకీయాలు చేయమని స్పష్టం చేశారు. 10 శాతం జీడీపీ తెలంగాణ నుంచి ఇచ్చే బాధ్యత తమదని చెప్పుకొచ్చారు. మూసీ ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్‌కు మోదీ సహకరించాలని కోరారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయని.. ఇకపై రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. ప్రధాని మోదీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. తెలంగాణను నెంబర్‌వన్ చేయడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు తెలంగాణ కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..

మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం
మే । సోమవారం । 11 । 2026


# మృత్యు శకటాలుగా ఇసుక, మట్టి లారీలు.

**తూర్పుగోదావరి -- కోనసీమ జిల్లాల్లో వరుస ప్రమాదాలు.**
**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం..**
**“ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి?”**

**మన దునియా,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా:మే10**

తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అక్రమ ఇసుక, బొండు మట్టి రవాణా రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతుండగా, భారీ వాహనాలు ప్రజలకు మృత్యు శకటాలుగా మారుతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా అధిక లోడులతో రోడ్లపై దూసుకెళ్తున్న లారీలు వరుస ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతుండగా సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇటీవల జరిగిన పలు ఘటనలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

ఏప్రిల్ నెలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గంటి పెదపూడి గ్రామ సమీపంలో సైకిల్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని బొండు మట్టి లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.అలాగే గత శనివారం అయినవిల్లి మండలం చింతనలంకకు చెందిన ఓ యువతి తన తండ్రితో కలిసి వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ దర్శనానికి వెళ్తుండగా కొత్తపేట గ్రామ సమీపంలోని బోడిపాలెం వంతెన వద్ద ఇసుక లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె తండ్రి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులను ఈ ఘటన తీవ్ర విషాదంలో ముంచేసింది.ఇక శనివారం తూర్పుగోదావరి జిల్లా మండపేట పట్టణ పరిధిలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఏడిద ప్రాంతంలోని ఓ ఫ్యాక్టరీలో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులను ఇసుక లోడుతో వెళు న్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దార్ల ప్రసాద్ (43), దార్ల శివకుమార్ (34) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ప్రసాద్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ పరారయ్యాడు.



నిబంధనలు గాలికొదిలేసిన మాఫియా

రెండు జిల్లాల్లో అక్రమ క్వారీలు, ఇసుక ర్యాంపులు, బొండు మట్టి మాఫియా విచ్చలవిడిగా సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ అనుమతులకు మించి అధిక లోడులతో వాహనాలు రోడ్లపై సంచరిస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. గ్రామీణ రహదారుల నుంచి జాతీయ రహదారుల వరకు ఇసుక, మట్టి లారీలు అతివేగంతో ప్రయాణిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అంటున్నారు.ప్రత్యేకించి రాత్రి వేళల్లో ఈ వాహనాలు భారీ శబ్దాలతో, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రయాణించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు శాశ్వత వికలాంగులుగా మారుతున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు మేల్కొని అక్రమ ఇసుక, మట్టి రవాణాపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధిక లోడ్లు, అతివేగం, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరిన్ని కుటుంబాలు రోడ్డున పడకముందే రోడ్లపై సంచరిస్తున్న మృత్యు శకటాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు...

# ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనకు బ్రేక్!

**మన దునియా మే,హైదరాబాద్:మే 10**

తెలంగాణ విద్యా వ్యవస్థలో కీలక ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది, తెలంగాణ లో ఇంటర్మీ డియట్ ప్రవేశాలకు సంబంధిం చి గత కొన్ని రోజులు గా నెలకొన్న సందిగ్ధత కు సీఎం రేవంత్ రెడ్డి తెరదించారు. ఈ విద్యా సంవత్సరం యథావిధిగా ఇంటర్మీ డియట్ ప్రవేశాలను చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. విద్యా సంస్కరణల్లో భాగంగా ఇంటర్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియను ప్రస్తుతానికి తాత్కాలి కంగా వాయిదా వేస్తు న్నట్లు స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి, సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులుగా పాఠశాల విద్యలో విలీ నం చేయాలని ప్రభు త్వం భావించింది. అయితే ఈ ప్రక్రియలో పలు సాంకేతిక సమ స్యలు ఎదురవుతుం డడం, విద్యా సంవ త్సరం ప్రారంభమై ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం తో విద్యార్థులు నష్టపో కూడదనే ఉద్దేశంతో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఇటీవల ప్రవేశాల నిలి పివేతపై అధికారులు జారీ చేసిన ప్రకటనతో విద్యార్థులు, తల్లిదం డ్రుల నుంచి వ్యక్తమైన ఆందోళనలను పరిగణ నలోకి తీసుకున్న ముఖ్యమంత్రి, వెంటనే ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలో పదో తరగతి తర్వాత విద్యార్థులు చదువు మానేసే సంఖ్య గణియంగా ఉంటోంది. దీనికి ప్రధాన కారణం ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ వేరుగా ఉండ డమేనని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ గుర్తించింది. మెజారిటీ రాష్ట్రాల్లో 11, 12




తరగతులు పాఠశాల విద్యలోనే కొనసాగు తున్నాయి. ఇంటర్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేస్తే, పదో తరగతి తర్వాత విద్యార్థులు చదువు ఆపేయ కుండా పైతర గతులకు కొనసాగే అవకాశం ఉంటుందని కమిషన్ తన నివేదిక లో పేర్కొంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ వేం నరేం దర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, ఇతర ఉన్నతాధికారులతో ఈ అంశంపై సుదీర్ఘం గా చర్చించిన అనం తరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

# హనుమకొండలో ఘనంగా నిర్వహించిన “వరంగల్ గ్రాండ్ ఓపెన్ టు ఆల్ చెస్ టోర్నమెంట్ -- 2026”

**మన దునియా. హనుమకొండ:**

హనుమకొండలోని ఎస్ ఆర్ డిజి స్కూల్‌లో జగన్ చెస్ అకాడమీ మరియు గాంబిట్ గ్రాఫిక్స్‌బిూ ఆధ్వర్యంలో “వరంగల్ గ్రాండ్ ఓపెన్ టు ఆల్ చెస్ టోర్నమెంట్ -- 2026” ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భారీ సంఖ్యలో చెస్ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా గండే కృష్ణస్వామి గారు (హనుమాన్ దీక్ష అధ్యక్షులు ఽ అన్నదానం కమిటీ చైర్మన్), తోట కనక రాములు గారు (కాకతీయ మున్నూరు కాపు పరపతి సంఘం అధ్యక్షులు), గిరి రాజన్న గారు (పద్మాక్షి కాలనీ డెవలప్మెంట్ ప్రెసిడెంట్), కనుకుంట్ల రవికుమార్ గారు(అన్నదాన కమిటీ సెక్రటరీ),ఉమారావు గారు, ఎస్ ఆర్ డిజి స్కూల్ ప్రిన్సిపాల్ రాజు సర్ పాల్గొన్నారు.మొత్తం రూ.25,000 నగదు బహుమతులు, 32 ట్రోఫీలు, వయో విభాగాలలో ప్రత్యేక బహుమతులు అందజేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నారుల నుండి సీనియర్ క్రీడాకారుల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఓపెన్ విభాగంలో-చాఖీవీ తుర్కా రాజు ప్రథమ స్థానం సాధించగా,-చాఖీవీ శ్రీకాంత్ మయకాల ద్వితీయ స్థానం, సమరతేజ కె తృతీయ స్థానం సాధించారు.

వయో విభాగాలలో:

అండర్-7 విభాగంలో అద్విత్ అనిశెట్టి,

అండర్-9 విభాగంలో అద్విక్ రామ్ రెడ్డి,

అండర్-11 విభాగంలో కడిపికొండ స్నిథిక్,

అండర్-13 విభాగంలో-చాఖీవీ శ్రీ సాయి ప్రీతమ్ కంకనాల,

అండర్-15 విభాగంలో రిత్విక్ గండు విజేతలుగా నిలిచారు.

టోర్నమెంట్ డైరెక్టర్ కె. జగన్ మాట్లాడుతూ వరంగల్‌లో చెస్ క్రీడాభివృద్ధికి మరిన్ని ప్రతిష్టాత్మక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రధాన ఆర్బిటర్ ఎం. అనిల్ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రత్యేక పర్సనలైజ్డ్ “సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్” అందజేయడం ఈ టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# ఇది మీ ప్రభుత్వం.. డ్రగ్స్‌పై ఈ రోజు నుంచే పోరాటం: సీఎం విజయ్

**మన దునియా,తమిళనాడు:మే 10**




తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధినేత విజయ్ తొలిసారిగా సభను ఉద్దేశించి ప్రసంగించారు. తన జీవితంలో చాలా కష్టాలు అనుభవించానన్న సీఎం విజయ్.. ఆకలి బాధలు అంటే ఏంటో తనకు తెలుసన్నారు. తనను అభిమానంగా పిలిచారు కాబట్టే రాజకీయాల్లోకి వచ్చానని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. ‘నేను మీ కుటుంబ సభ్యుడి లాంటి వాడిని. సినిమాల్లో నన్ను ఉన్నతస్థాయిలో నిలిపారు. తమ్ముడూ రా.. అంటూ పిలిచారు కాబట్టే రాజకీయాల్లోకి వచ్చాను. నా ప్రయాణంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా. ఇది మీ ప్రభుత్వం.. డ్రగ్స్‌పై ఈ రోజు నుంచే పోరాటం ప్రారంభం’ అని సీఎం విజయ్ అన్నారు.ప్రస్తుతం.. తమిళనాడు ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని విజయ్ తన ప్రసంగంలో వెల్లడించారు. గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసిందని.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. ఏది సాధ్యమో అది మాత్రమే చేస్తామని.. అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ‘దిస్ ఈజ్ న్యూ బిగినింగ్. ప్రజా ధనాన్ని వృథా చేయను.. దోచుకోను. టీవీకేలో ఒకే ఒక అధికార కేంద్రం ఉంది.. అది విజయ్ మాత్రమే. నేను పవర్ సెంటర్.. మరో పవర్ సెంటర్ ఉండదు.. ఉండబోదు. మైనారిటీ ప్రజలకు, విద్యార్థుల భవిష్యత్తుకు అండగా ఉంటా. కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైంది. వారికి రుణపడి ఉంటా. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మిత్రువులైనా, శత్రువులైనా.. అందరికీ ఒకే చట్టం’ అని ముఖ్యమంత్రి విజయ్ పేర్కొన్నారు..

## పడకేసిన పారిశుధ్యం

**ముని్సపాలిటీలో పారిశుధ్యనీ గాలికి వదిలేసిన చైర్మన్ కమిషనర్?**

**గత 3 రోజుల నుంచి డివైడర్ పక్కన, రోడ్డు మీద చెత్త అలానే ఉన్న పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్.**

**మన దునియా,జోగులాంబ గద్వాల జిల్లా:మే10**



జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం రోడ్డులో గల మెయిన్ రోడ్డు డివైడర్ పక్కల పారిశుధ్యశీ నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. ప్రధాన రోడ్డులో డివైడర్ పక్కన గత మూడు రోజుల నుంచి చెత్త, ఎండుగడ్డి, వ్యర్థాలు అలానే పేరుకుపోయి ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ ఏ మాత్రం ఈ దుస్థితిని పట్టించుకోవడం లేదని గద్వాల పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై చెత్త వల్ల వాహనదారులకు ఇబ్బందిగా ఉండటంతో పాటు, దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపాలిటీ చైర్మన్ స్పందించి రోడ్డు డివైడర్ పక్కన ఉన్నటువంటి చెత్తచెదారాన్ని అలాగే కొన్ని వార్డులలో చెత్త చెదారశీ పేరుకుపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్న వాటిని తొలగించాలని వార్డు ప్రజలు కోరుచున్నారు. వార్త సేకరణ... రామాంజనేయులు BRK న్యూస్ రిపోర్టర్ గద్వాల


# పెద్దపల్లి జిల్లాలో యువకుడి దారుణ హత్య?

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే10**

పెద్దపల్లి జిల్లాలో ఓ దళిత యువకుడి దారుణ హత్యతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి, ఈ హత్యకు ప్రేమ వ్యవ హారమే కారణమని పోలీసులు అనుమాని స్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామాని కి చెందిన జూల వంశీ అనే దళిత యువకు డు దారుణ హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదల గండి సమీపంలోని దట్టమైన అడవిలో కుళ్ళిన స్థితిలో యు వకుడి మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఏప్రిల్ 30న కనబడ కుండా పోవడంతో మూడు నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి కాల్ డేటా ఆధారంగా హైదరాబా ద్ కు సంబంధించిన ఒక యువతిని కలవ డానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని ఆమె భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

ప్రేమ వ్యవహారమే కారణం

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొ కరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాక చక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్ కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడం తో వంశీ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్య మైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది రోజులు కావడం తో అతని మృతదే హం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# పీఎం మోడీ తెలంగాణ టూర్... సీఎం రేవంత్ కీలక ప్రతిపాదన

**మన దునియా,హైదరాబాద్:మే 10**



– ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు సంబంధించిన ప్రాజెక్టులకు త్వరితగతిన క్లియరెన్స్ కోసం ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక సింగిల్ విండో టాస్క్ ఫోర్స్దేశంలోని ఆరు ప్రధాన మహానగరాలకు సంబంధించిన జాతీయ ప్రాధాన్యత కల్గిన కీలక ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడానికి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ప్రత్యేక సింగిల్ విండో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోడీని కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చారు.హైదరాబాద్‌లో ప్రధాని సమక్షంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సభలో సీఎం ఈ కీలక ప్రతిపాదన చేశారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు సంబంధించిన ప్రాజెక్టులకు త్వరితగతిన క్లియరెన్స్ ఇవ్వాలంటే ప్రత్యేక వ్యవస్థ అవసరమని తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధిలో ఈ ఆరు మహానగరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు.యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలంటే మెగా నగరాల అభివృద్ధి అత్యంత ముఖ్యమని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్‌లో మోదీ పర్యటన.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం


**మన దునియా,హైదరాబాద్:మే 10**




భాగ్యనగరంలోని హైటెక్‌సిటీలో గల హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ కు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సత్కరించారు. అనంతరం.. మోదీకి వెండి నంది విగ్రహాన్ని బహుకరించారు. ఇక.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శ్రీరాముడి ప్రతిమను మోదీకి బహూకరించారు. తెలంగాణలో మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి, రవాణా, ఆరోగ్య రంగాల పురోగతికి సంబంధించి సుమారు రూ.9,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం సహా మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో రూ.3,180 కోట్లతో చేపట్టే రహదారి పనులు, రూ.2,360 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఉన్నాయి. రూ.610 కోట్లతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్‌కు శ్రీకారం చుట్టిన మోదీ.. రూ.1,243 కోట్లతో కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం రూ.1,700 కోట్లతో నిర్మించిన పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభత్సవంలో పాల్గొన్న ప్రధాని.. రూ.300 కోట్లతో నిర్మించిన రైలు అండర్ రైల్ బైపాస్ లైన్‌నూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ప్రధాని ప్రారంభించిన ప్రాజెక్టుల్లో వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుకానున్న పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంత విస్తరణ, హైదరాబాద్-పనాజీ ఆర్థిక కారిడార్‌కు సంబంధించిన జాతీయ రహదారి పనులు, మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్‌ఫీల్డ్ టెర్మినల్, హైటెక్‌సిటీలో ఆధునిక క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వంటి కీలక ప్రాజెక్టులున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో రాష్ట్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, రహదారులు, ఆరోగ్య సేవల విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ తెలిపారు..

# శంషాబాద్ సమీపంలో దారి దోపిడి.. దొంగలు అరెస్ట్

**మన దునియా,హైదరాబాద్,మే10**



దారి దోపిడీకి పాల్పడిన దొంగలు.. చిన్న తప్పు చేసి పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. ఈ ఘటన ఆదివారం హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో రైలు దిగిన ఒక కుటుంబం కొత్తూరుకు ఆటోలో బయలుదేరింది. ఈ సందర్భంగా శంషాబాద్ సర్కిల్ పరిధిలోని గ్యాస్మీయా గూడ సమీపంలో ఆటోలో వస్తున్న ఆ కుటుంబన్ని కొందరు దుండగులు అడ్డగించారు. వారిపై దాడి చేసి రూ. 1,800 నగదు, రెండు వెండి చైన్లతోపాటు ఉంగరం, రెండు మొబైల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. అలాగే గూగుల్ పే ద్వారా వారి వద్ద నుంచి రూ.5 వేలు నగదును దొంగలు తమ ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. ఈ దోపిడీ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తామంటూ వారిని బెదిరించి.. దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితులు శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు. బాధితులు చెల్లించిన గూగుల్ పే నెంబర్ ఆధారంగా దొంగలు ఎక్కడ ఉన్నారనే విషయాన్ని గుర్తించారు.ఈ దోపిడీకి పాల్పడిన దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదుతోపాటు వెండి సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నిందితులు అబ్దుల్ యాసిన్, ఆటో డ్రైవర్ మహమ్మద్ మూసిన్, అబ్దుల్ మోసిన్, అతీఫ్ ఖాన్‌లను అరెస్టు చేసినట్లు శంషాబాద్ పోలీసులు వివరించారు..

# హైదరాబాద్‌లో మోదీ పర్యటన.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**మన దునియా,హైదరాబాద్,మే 10**




భాగ్యనగరంలోని హైటెక్‌సిటీలో గల హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ కు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సత్కరించారు. అనంతరం.. మోదీకి వెండి నంది విగ్రహాన్ని బహుకరించారు. ఇక.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శ్రీరాముడి ప్రతిమను మోదీకి బహూకరించారు. తెలంగాణలో మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి, రవాణా, ఆరోగ్య రంగాల పురోగతికి సంబంధించి సుమారు రూ.9,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం సహా మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో రూ.3,180 కోట్లతో చేపట్టే రహదారి పనులు, రూ.2,360 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఉన్నాయి. రూ.610 కోట్లతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్‌కు శ్రీకారం చుట్టిన మోదీ.. రూ.1,243 కోట్లతో కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం రూ.1,700 కోట్లతో నిర్మించిన పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభత్సవంలో పాల్గొన్న ప్రధాని.. రూ.300 కోట్లతో నిర్మించిన రైలు అండర్ రైల్ బైపాస్ లైన్‌నూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ప్రధాని ప్రారంభించిన ప్రాజెక్టుల్లో వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుకానున్న పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంత విస్తరణ, హైదరాబాద్-పనాజీ ఆర్థిక కారిడార్‌కు సంబంధించిన జాతీయ రహదారి పనులు, మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్‌ఫీల్డ్ టెర్మినల్, హైటెక్‌సిటీలో ఆధునిక క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వంటి కీలక ప్రాజెక్టులున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో రాష్ట్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, రహదారులు, ఆరోగ్య సేవల విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ తెలిపారు..

# నేను ఆ రోజు బ్రోతల్ కీపర్‌గా వెళ్లా..రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా: మల్కాజిగిరి సీపీ సుమతి

**మన దునియా,మల్కాజిగిరి,హైదరాబాద్:మే 10**

సీనియర్ ఐపీఎస్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఓ సాధారణ మహిళగా ఆమె స్రీకెట్ ఆపేరషన్ చేపట్టారు.ఆపరేషన్‌లో భాగంగా అర్ధరాత్రి రోడ్డుపై నిలబడిన ఆమెను దాదాపు 40 మంది పోకిరీలు వేధింపులకు పాల్పడ్డారు. జుగుప్సకరమైన మాటలతో ఇబ్బందులకు గురి చేశారు. వారందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.అయితే సుమతి మేడం ఇలా ఫీల్డ్ ఆపరేషన్లు చేపట్టడం ఇదే తొలిసారి కాదు. ఆమె గతంలోనూ ఇలాంటి సీక్రెట్ ఆపేరషన్లు చేపట్టి అమ్మాయిల అక్రమ రవాణా, వేధింపులకు గురి చేస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2004 సమయంలో హైదరాబాద్ కూకట్‌పల్లిలో అమ్మాయిలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ఓ ముఠా ఆట కట్టించారు. ఆ రోజు ఏం జరిగింది..? ఎలా ఆ ముఠాను పట్టుకున్నారనే విషయాలను ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అమ్మాయిలతో ట్రాఫికింగ్ చేస్తున్నారన్న సమాచారంతో అప్పట్లో ఓ స్టింగ్ ఆపరేషన్ చేపట్టాం. హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల రైడ్ చేశాం. చివరగా.. కూకట్‌పల్లి, చందానగర్ ఏరియాలో మాకు ఓ ఇన్ఫర్మేషన్ దొరికింది. అమ్మాయిలను రొంపిలోకి దింపుతున్న వాళ్లను పట్టుకునేందుకు నేను కూడా ఓ బ్రోతల్ కీపర్‌లాగా వెళ్లాలనుకున్నా. మేం చేసిన ఆపరేషన్‌లో అదొక భాగం.దీంతో నేను బిజినెస్ చేసేవాళ్ల దగ్గరకు వెళ్లా. వెళ్తూ వెళ్తూ వెపన్ పెట్టుకున్నా. అమ్మాయిలను సప్లయ్ చేసేవాళ్ల ఆటో ఎక్కి కూకట్‌పల్లి నుంచి బయల్దేరాం. అలా వెళ్తున్న క్రమంలో నన్ను ఫాలో అవుతున్న ఇద్దరు ఎస్సైల వెహికల్ మిస్ అయిపోయింది.చివరకు నన్ను ఓ బ్రోకర్ అమ్మాయిలను ట్రాఫికింగ్ చేసే చోటుకు తీసుకెళ్లారు.అక్కడ లావుగా ఉన్న ఉ ముగ్గురు లేడీస్ ఉన్నారు. వారితో మాట్లాడటానికి వచ్చిన మరికొందరు అమ్మాయిల సప్లయర్స్ కూడా ఉన్నారు. ఇది చాలా సినిమాటిక్‌గా ఉంది. నన్ను చూసి వాళ్లకు డౌట్ వచ్చింది. ఇంత యంగ్ ఉంది నిజంగానే బ్రోకరా..? అని సందేహించారు.




కానీ నేను వాళ్లను చాలా తెలివిగా నమ్మించాను. నేను ఆర్గనైజర్‌గా అక్కడకు వెళ్లి.. నా దగ్గర 10 మంది అమ్మాయిలు ఉన్నారని చెప్పా. దాంతో వాళ్లలో ఒకడు మీ లోకేషన్ దగ్గరకు తీసుకెళ్లమని బలవంతపెట్టాడు. ఇప్పుడు కాదు..15 రోజుల తర్వాత కాంటాక్ట్ అవుతా అని చెప్పా. అయినా వాళ్లు ఇప్పుడే కాంటాక్ట్ ఇవ్వాలని చెప్పటంతో వారికి అనుమానం రాకుండా వారితో పాటే ఆటోలో ఎక్కి బయల్దేరాం. అలా తిరిగి కూకట్‌పల్లి వరకు వచ్చాం. పోలీసులకు నాకు కాంటాక్ట్ లేదు. సైట్‌లోకి ఎవరూ రాలేదు. దాంతో రెండు నిమిషాల్లో ఫోన్ చేసుకొని వస్తానని సినిమాల్లో చూపించిన మాదిరిగా బురిడీ కొట్టించి మా వాళ్లను అక్కడకు పిలిపించా.దీంతో అమ్మాయిలను సప్లయ్ చేసే ఆర్గనైజర్లు, ఆ ముఠా సభ్యులు దొరికిపోయారు. కానీ ఆ రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా. ఏ మాత్రం తేడా వచ్చినా.. నేను సేవ్ అవ్వలేను.. డిపార్ట్‌మెంట్ ఇబ్బందుల్లో పడుతుంది. కానీ నా దగ్గర వెపన్ ఉండటమే నా ధైర్యం. అమ్మాయిలు ఏ సమయంలోనైనా ధైర్యంగా ఉండాలి. మనల్ని మనం కాపాడుకునేందుకు ప్రయత్నించాలి. కాలేజీలో చదువుకునే సమయంలో నేను కూడా చాలా సార్లు వేధింపులకు గురయ్యా. కానీ ధైర్యంగా ముందుడుగా వేయాలి. తల్లిదండ్రులు కూడా అమ్మాయిల్లో ధైర్యాన్ని నూరిపోయాలి.' అని సీపీ సుమతి వెల్లడించారు.

# ఏనుమాముల మార్కెట్‌లో రూ.2.5 కోట్ల మోసం కలకలం?

**తోటి వ్యాపారిని మోసం చేసి పరారైన ట్రేడర్‌పై కేసు**

**మన దునియా,వరంగల్, ఏనుమాముల:మే 10**

వరంగల్, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపార లావాదేవీల పేరుతో భారీ మోసం జరిగిన ఘటన కలకలం రేపుతోంది. తోటి వ్యాపారిని నమ్మించి కోట్ల రూపాయల సరుకును తీసుకుని, అనంతరం చెక్కులు బౌన్స్ కావడంతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి పరారైన ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం.. "మోక్ష ఎంటర్‌ప్రైజెస్" యజమాని పోటూ వినయ్ కుమార్ వద్ద నుంచి "శ్రీవిద్య ట్రేడింగ్ ఫోరం" నిర్వాహకుడు ఐలయ్య అలియాస్ అరుణ్ గత ఏప్రిల్ నెలలో విడతల వారీగా సుమారు రూ.33,81,011 విలువైన మిర్చి సరుకును కొనుగోలు చేశాడు. సరుకు తీసుకున్న అనంతరం చెల్లింపుల కోసం ఇచ్చిన చెక్కులు బ్యాంకులో బౌన్స్ అయినట్లు తెలుస్తోంది.బకాయి డబ్బుల విషయమై బాధితుడు పలుమార్లు సంప్రదించగా, నిందితుడు ఈ నెల 6వ తేదీ నుంచి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుండా పోయినట్లు సమాచారం.ముందస్తు ప్రణాళిక ప్రకారమే కుటుంబ సభ్యులతో కలిసి పరారైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు ఐలయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు శోభ, నాగరాజు, మానస, సందీప్‌లపై ఏనుమాముల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ జవ్వాజి సురేష్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.ఇక మార్కెట్ వర్గాల్లో మాత్రం మొత్తం లావాదేవీలు సుమారు రూ.2.5 కోట్ల వరకు ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది.

# సినిమాలకు త్రిష గుడ్ బై..




**మన దునియా,తమిళనాడు:మే 10**

ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోన్న పేరు త్రిష కృష్ణన్ అటు తమిళ్.. ఇటు తెలుగు ఇండస్ట్రీలలో త్రిష సంచలనం సృష్టిస్తోంది. తమిళనాడు సీఎం విజయ్.. ఎన్నికల్లో గెలవడానికి ఆమె కారణమని వార్తలు వస్తూనే ఉన్నాయి. నేడు విజయ్ ప్రమాణ స్వీకారం వేడుకలో ఆమెనే సెంట్రాఫ్ ఎంట్రాక్షన్ అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. నిండుగా చీరకట్టుకొని, కొప్పున మల్లెపూలు చుట్టుకొని అందంగా తయారయ్యి కనిపించింది. అంతేనా.. విజయ్ స్పీచ్ ఇస్తుంటే ఒక భార్య ఎంత ఎమోషనల్ అవుతుందో అంతకు మించి త్రిష ఎమోషనల్ అయ్యి కన్నీరు పెట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఎట్టకేలకు విజయ్ సీఎం అయ్యాడు.. మరి త్రిష పరిస్థితి ఏంటి.. ? ప్రస్తుతం కోలీవుడ్ వర్గాల్లో ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల్లో విజయ్ గెలిచిన దగ్గరనుంచి త్రిషకు ఖచ్చితంగా సీటు ఇస్తాడని వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. విజయ్ తాను వదిలేసిన సీటును త్రిషకు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తాడా.. ? అంటే నిజమే అన్న మాటలు వినిపిస్తున్నాయి. తిరుచ్చిలో గెలిచిన విజయ్.. ఆ స్థానానికి రాజీనామా చేసి ఆ స్థానంలో త్రిషను నిలబెట్టనున్నాడట. ఇదే కనుక జరిగితే త్రిష ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ఖాయం. రాజకీయాల్లోకి రావడం త్రిష చిన్నప్పటినుంచి కంటున్న కల. పదేళ్ల క్రితమే ఆమె సీఎం అవుతాను అని ఎంతో కాన్ఫిడెంట్ గా చెప్పింది. ఇప్పుడు విజయ్ ఎలాగూ తోడు ఉన్నాడు. అందుతున్న సమాచారం ప్రకారం ఇకనుంచి త్రిష ఎక్కువ రాజకీయాల మీదనే ఫోకస్ చేయనుందని తెలుస్తోంది. సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టేసి.. పూర్తిగా ప్రజాసేవకే అంకితమవ్వాలని చూస్తోందంట. ఎలాగూ త్రిష కొన్నాళ్లుగా పరాజయాలనే చవి చూస్తూ వస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఉన్నవి రెండే సినిమాలు.. తెలుగులో విశ్వంభర.. తమిళ్ లో కరుప్పు. ఈ సినిమానే తెలుగులో వీరభద్రుడుగా రిలీజ్ చేస్తున్నారు. మే 14 న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఆన్‌లైన్ వార్తలుఒకవేళ సినిమాల్లో త్రిష కొనసాగాలి అంటే.. కచ్చితంగా ఆమెకు ఒక మంచి హిట్ అనేది చాలా అవసరం. ఇప్పటివరకు కరుప్పు ప్రమోషన్స్ మొదలుపెట్టిందే లేదు. కథ నచ్చి రిలీజ్ తరువాత ప్రేక్షకులు ఆదరిస్తే ఓకే కానీ, లేకపోతే కరుప్పు కూడా అటకెక్కినట్టే. ఇవన్నీ ఆలోచించే త్రిష ప్రమోషన్స్ ని కూడా సీరియస్ గా తీసుకోలేదని, ఈ రెండు సినిమాలు కాకుండా ఆమె ఏ కొత్త సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని తెలుస్తోంది. మరి అందాల భామ త్రిషను ఇకనుంచి గ్లామర్ లుక్ లో సినిమాల్లో చూస్తామా.. లేక సింపుల్ లుక్ లో క్యాబినెట్ లో చూస్తామా అనేది విజయ్ చేతిలోనే ఉంది..

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

**మన దునియా,హైదరాబాద్,మే10:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. లేఖకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...

1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్? నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు అడ్డంకులు తొలిగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.

2. మూసీ నది పునరుజ్జీవనం

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం తగిన సహకారం అందించాలి. మూసీని కేవలం శుద్ధి ప్రాజెక్టుగా కాకుండా, నగర పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, పర్యాటకం, పట్టణ సుందరీకరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టుగా ఎంచుకుంది. కేంద్రం ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు జాతీయ స్థాయి అర్బన్? రివర్ పునరుద్ధరణ ప్రాజెక్టుగా పరిగణించి కేంద్రం త్వరగా నిధులు, అనుమతులివ్వాలి.

3. రీజినల్ రింగ్ రోడ్

తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజనల్ రింగ్ ?రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్? ఆమోదంతో పాటు నిధులు మంజూరు చేయాలి.? దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు అనుమతులు వెంటనే అప్రూవ్ చేయాలి. రీజనల్? రింగ్ రోడ్డు పూర్తైతే హైదరాబాద్‌పై రవాణా ఒత్తిడి తగ్గి, చుట్టుపక్కల జిల్లాల్లో పెట్టుబడులు, ఉపాధి, రవాణా సౌకర్యాలు పెరుగుతాయి.

4. రీజనల్? రింగ్? రైలు

రీజనల్? రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలి. వంద శాతం కేంద్రం నిధులతోనే ఈ ప్రాజెక్టు చేపట్టాలి.

5. గ్రీన్? ఫీల్డ్ ఎక్స్?ప్రెస్? హైవే

హైదరాబాద్? నుంచి అమరావతి మీదుగా బందర్? పోర్ట్ వరకు 12 లేన్? గ్రీన్? ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్? హైవే, హైదరాబాద్? నుంచి బెంగుళూరు హై స్పీడ్? కారిడార్?ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్? ఫీల్డ్ ఎక్స్? ప్రెస్? హైవే నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం చొరవ చూపాలి.

6. రేడియల్ రోడ్లు

ఔటర్? రింగ్? రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్? రోడ్లను నిర్మించాల్సి ఉంది. రేడియల్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.45 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటిని రాష్ట్ర రోడ్లుగా కాకుండా, జాతీయ అభివృద్ధి కారిడార్లుగా పరిగణించాలి.

7. హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్ట్

హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ రిలీఫ్ నగరంగా మార్చే ప్రాజెక్టు కేంద్రం ఆర్థిక సాయం అందించాలి. ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు, జంక్షన్ అభివృద్ధి, ప్రధాన జాతీయ రహదారుల విస్తరణకు నిధులివ్వాలి. ఈ ప్రాజెక్టులు పూర్తైతే ప్రయాణ సమయం తగ్గి, ఇంధన వినియోగం, కాలుష్యం, ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతాయి.

8. సెమీ కండక్టర్ ప్రాజెక్టులు

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీ పరిసరాలను సెమీకండక్టర్--ఎలక్ట్రానిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద తెలంగాణకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటికే కేంద్ర పరిశీలనలో ఉన్న ప్రాజెక్టులకు తుది ఆమోదం ఇవ్వాలి.

9. తుమ్మిడిహెట్టి -- మహారాష్ట్ర నో అబ్జెక్షన్

తెలంగాణలోని మెట్ట ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో సాగు నీటిని, తాగునీటిని అందించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకరించాలి. అంతరాష్ట్ర సమన్వయం అవసరమైనందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు ముందుకు సాగేలా కేంద్రం మధ్యవర్తిత్వం చేయాలి. 150 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి నో అబ్జెక్షన్? ఇప్పించాలి.

10. విభజన హామీలు -- పెండింగ్ అంశాలు

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీల్లో అనేక అంశాలు ఇంకా పూర్తిగా అమలు కాలేదు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా వీటిని కేంద్రం అమలు చేయాలి. కాజీపేటలో ప్రస్తుతం రూ.521 కోట్ల వ్యయంతో తయారీ యూనిట్ పనులు పూర్తికి సమీపంలో ఉన్నప్పటికీ, దాన్ని పూర్తి స్థాయి కోచ్ ఫ్యాక్టరీగా అభివృద్ధి చేయాలి. పెండింగ్ రైల్వే లైన్లకు ఆమోదం తెలపాలి. కొత్త జిల్లాలకు జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు త్వరగా మంజూరు చేయాలి.పై అంశాలను ప్రధాని మోదీకి రాసిన లేఖలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు ఈ అంశాల విషయంలో మోదీపై ఒత్తిడి తీసుకువచ్చి వెంటనే అనుమతులు వచ్చేలా చూడాలని ఆయన సూచించారు. ఈ అంశాలపైన స్పష్టత ఇస్తేనే తెలంగాణపైన ప్రధాని మోదీకి, బీజేపీకి ప్రేమ ఉన్నట్లుగా భావిస్తామని, లేకుంటే మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు ద్రోహులుగా చూస్తారని మహేశ్ గౌడ్ అన్నారు..



# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది: కిషన్‌రెడ్డి




**మన దునియా,హైదరాబాద్,మే10**

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఒకేసారి 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు మాదిరిగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతాయని వెల్లడించారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో పర్యటించారు. హెచ్ఐసీసీలో రూ.9,500 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ అందుకోనున్నాం. త్వరలోనే రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభం అవుతాయి. గతంలో మోదీ తెలంగాణ పర్యటనల్లో అప్పటి సీఎం హాజరుకాలేదు' అని అన్నారు.

మోదీ శ్రీకారం చుట్టిన అభివృద్ధి పనులు ఇవే..

రూ.3,180 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన

రూ.2,360 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన

రూ.610 కోట్లతో IOL టెర్మినల్‌కు శ్రీకారం

రూ.1,243 కోట్లతో కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులు


రూ.1,700 కోట్లతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభం

రూ.300 కోట్లతో నిర్మించిన అండర్ రైల్ బైపాస్ లైన్ ప్రారంభం..

# ఫిష్ వెంకట్ మరణం.. ప్రభాసే కారణం

**మన దునియా హైదరాబాద్ మే 10**

ప్రభాస్ సాయం చేస్తాడనే ఫేక్ ప్రచారం వలనే తన భర్త ఫిష్ వెంకట్ మరణించాడని ఆయన భార్య సువర్ణ ఆరోపించడం సంచలనంగా మారింది. కామెడీ విలన్ గా ఫిష్ వెంకట్ ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించాడు. ఇక గతేడాది అనారోగ్య సమస్యలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ జూలై 18 న మరణించాడు. అయితే తన భర్త చావుబతుకుల మధ్య ఉన్నాడని, తమ వద్ద డబ్బులు లేవని, ఎవరైనా ఇండస్ట్రీకి సంబంధించినవాళ్ళు ఆర్థిక సహాయం చేయాలని ఫిష్ వెంకట్ భార్య కోరింది. ఇక ఈ విషయం తెలుసుకున్న ప్రభాస్ పీఆర్ టీమ్.. సువర్ణతో ఫోన్ కాల్ మాట్లాడి.. ఫిష్ వెంకట్ చికిత్స కోసం రూ. 50 లక్షలు పంపిస్తున్నట్లు తెలిపారని వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని సువర్ణ కూడా మీడియా ముందు చెప్పింది. ఆ తరువాత కేవలం కాల్ మాత్రమే వచ్చిందని, డబ్బులు రాలేదని, ఆ డబ్బు లేకనే వెంకట్ మరణించాడని ఆమె తెలిపింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సువర్ణ మరోసారి తన భర్త మరణానికి ప్రభాస్ పేరు బయటకు రావడమే కారణమని తెలిపింది. తాజాగా ఫిష్ వెంకట్ భార్య సువర్ణ మాట్లాడుతూ "ప్రభాస్ సాయం చేశాడనే వార్తలు రావడంతో ఇతరులు సహాయం చేయడం ఆపేశారు. ఆ ఫేక్ న్యూస్ రాకపోయి ఉంటే నా భర్త బతికి ఉండేవాడు. కనీసం ప్రభాస్ అయినా చూసి.. నేనేం చేయకుండా నా పేరు చెప్తున్నారని వారి మీద యాక్షన్ తీసుకున్నారా అంటే.. లేదు. ఆయన కూడా పట్టించుకోలేదు. ఒకవేళ ప్రభాస్ పేరు బయటకు రాకపోయి ఉంటే.. ఎవరైనా హెల్ప్ చేసేవారు. అలా చేసి ఉంటే మా అయన ఇప్పుడు బ్రతికి ఉండేవాడు. ఆ న్యూస్ బయటకు వచ్చేసరికి ఎవరు డబ్బులు వేయలేదు' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సువర్ణ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ వ్యాఖ్యలపై ప్రభాస్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఈ విషయం కనీసం ప్రభాస్ కి కూడా తెలిసి ఉండదు. అలాంటప్పుడు ప్రభాస్ పై నిందలు వేయడం కరెక్ట్ కాదని ఫ్యాన్స్ అంటున్నారు..



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం


## మేర కార్పొరేషన్ చైర్మన్ గారు బ్రహ్మ, శ్రీ, వెంకట్, రాజాం గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసినారు



**మన దునియా. హనుమకొండ:**

విశ్వ బ్రాహ్మణ ఐక్య వేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసినారు ఇటీవల నియమితులైన చైర్మన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మ, శ్రీ, వెంకట్, రాజాం, గారికీ,, సామాజిక, నాయ, వేదిక, న్నండి, మరియు, విశ్వబ్రాహ్మణ, సంగం, నుండి, సన్మానం, చేయడం, జరిగింది, ఇందులో, స్టేట్, ప్రెసిడెంట్, యశోబోయేనా, సాంబాయ, మరియు, వరంగల్, జిల్లా, ప్రెసిడెంట్, కలకోటి, శ్రీధర్,, రాష్ట్ర, మహిళా, క్యారీదర్శి,పబ్బ ఉమా, అక్క,,జిల్లా, కార్యదర్శి, మొగులోజు, శ్రీనివాస్, ట్రజారర్,, ఓదెల, తిరుపతి,, కలకోటి, భాస్కర్, నాయకులు,, జిల్లా, క్యారీదర్శి, మహిళా, విభాగం, కలకోటి, గీత చారి,, కాపు, విభాగం, వైస్ ప్రెసిడెంట్, సాగరిక, తదితరులు, పాలొగొన్నారు

## పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

**మన దునియా, వాజేడు,మే 10**




ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్నందుకు ఆయనకు అభిమానులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు అందజేశారు న్యాయం నిజాయితితొ విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు లభించాలని కోరారు పేరూరు ప్రాంత ంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన పాత్ర ప్రశంసనీయమని స్థానికులు అన్నారు మీ భద్రత ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు మీరు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో లేగ దూడను రక్షించే క్రమంలో తండ్రి కొడుకు మృతి

**మన దునియా, వాజేడు, మే 10**




ములుగు జిల్లాలో తాజాగా జరిగిన విషాద ఘటనలో తండ్రి కొడుకులు మృతి చెందడంపై బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం కర్లపల్లి గ్రామంలో 9వ తారీకు శనివారం జరిగిన ఘటనలో చోటుచేసుకుంది సుమారు 35 అడుగుల లోతైన బావిలో పడిపోయిన లేగ దూడను రక్షించే క్రమంలో కుమారుడు రస్పుత్ ఇద్దరు బావిలోకి దిగారు అయితే వారు పట్టుకున్న తాడు ఒకేసారి తెగిపోవడంతో ఇద్దరు నీటిలో పడి ఊపిరాడక మృతి చెందారు ఒక మూగజీవిని కాపాడాలని గొప్ప మనసు నీ తండ్రి కొడుకులు ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ప్రగాఢ సానుభూతి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కుటుంబానికి ఈ కష్ట సమయంలో దేవుడు మనోధైర్యాన్ని నింపాలని కోరుకుంటున్నాను

## ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది.

## చంద్రుపట్లలో ఘనంగా చిరుతల రామాయణం





**మన దునియా, వాజేడు, మే10**


ములుగు జిల్లా వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామంలో భక్తి పంవశంతో కొలువుదీరుస్తున్న చంద్రుపట్ల భక్తులు వేషాధారణతో చిరుతల రామాయణం ఒక దైవ కార్యాన్ని ప్రారంభించడం జరిగింది ఈ భక్తి పరవశమైన కార్యక్రమంలో వేషధారణలో రాముడు లక్ష్మణుడు రకరకాల పాత్రలతో వేసుకున్నారు ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి భద్రాచలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఫారెస్ట్ డెవలప్మెంట్ శాఖ చైర్మన్ పోదాం వీరయ్య గారు హాజరు కావడం జరిగింది. మరియు వారితో పాటు నూగురూ మార్కెట్ వైస్ చైర్మన్ పూణేం రాంబాబు దబ్బకట్ల లక్ష్మయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుగు జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి దాసరి మురారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనపర్తి దేవయ్య గడ్డం సత్యనారాయణ దాసరి సుమను టేకులగూడెం సర్పంచ్ చిడెం బాలకృష్ణ కోడె రవి తొంగల విక్రమ్ దాసరి మోహన్ రావు బగుతు సమ్మయ్య మొదలగువారు చంద్రుపట్ల గ్రామంలో మొదటిసారిగా చిరుతల రామాయణం పాత్రలతో వేయటం చాలా సంతోషకరంగా ఉన్నదని దీన్ని భక్తిశ్రద్ధలతో వేషధారణ తిలకించటంతో విశేషమైన ప్రేక్షకులు భక్తి జనం తరలి రావడంతో వేషధారణలో ఉన్న వారిని చూసి రాముడు లక్ష్మణుడు సీతాదేవి మన గ్రామంలో వచ్చినట్టుగా ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు

## సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు


సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.

**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (శ్రాఖీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (శ్రాఖీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ముంబై ఇండియన్స్ తో మ్యాచ్... టాస్ గెలిచిన ఆర్సీబీ

**ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

**మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్న ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్**

**రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది**

**ఇరు జట్లలోనూ ఎలాంటి మార్పులు లేవని ప్రకటించిన కెప్టెన్లు**

**ప్లేఆఫ్ రేసులో నిలవాలంటే రెండు జట్లకు ఈ మ్యాచ్‌లో గెలుపు అత్యంత కీలకం**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ముంబై ఇండియన్స్ (ఎంఐ), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య కీలక పోరుకు రంగం సిద్ధమైంది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు రాయ్‌పూర్ ఆర్సీబీకి కొత్త హోమ్‌గ్రౌండ్‌గా మారింది. ఇరు జట్లూ తమ గత మ్యాచ్‌లలో ఆడిన ఆటగాళ్లతోనే బరిలోకి దిగుతుండటం విశేషం.వరుసగా రెండు ఓటములతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్న ఆర్సీబీ, ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లేఆఫ్ అవకాశాలను పదిలం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు, పట్టికలో 9వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్‌కు ఇది దాదాపు నాకౌట్ మ్యాచ్. ఇక్కడి నుంచి ప్రతీ గెలుపు వారికి అత్యంత కీలకం. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ఇంకా గాయం నుంచి కోలుకోకపోవడంతో సూర్యకుమార్ యాదవ్ ముంబై జట్టుకు సారథం వహిస్తున్నాడు.టాస్ అనంతరం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ మాట్లాడుతూ, “మేం మొదట బౌలింగ్ చేస్తాం. పిచ్ బాగుంది, గట్టిగా ఉంది. అందుకే ఛేజింగ్‌కు మొగ్గు చూపుతున్నాం. గత ఓటముల గురించి ఆలోచించకుండా మా బలాలపై దృష్టి పెడతాం,” అని తెలిపాడు. ముంబై కెప్టెన్ సూర్యకుమార్ స్పందిస్తూ, “మొదట బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. బోర్డుపై పరుగులు ఉంచి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాలనుకుంటున్నాం” అని పేర్కొన్నాడు.

తుది జట్లు:

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లీ, జాకబ్ బెథెల్, రజత్ పటిదార్ (కెప్టెన్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ, రసిఖ్ సలామ్ దార్.

లిఇంపాక్ట్ సబ్స్:లి దేవదత్ పడిక్కల్, జోర్డాన్ కాక్స్, మంగేష్ యాదవ్, వెంకటేశ్ అయ్యర్.

ముంబై ఇండియన్స్: రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, విల్ జాక్స్, రాజ్ బావా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, ఏఎం గజన్ఫర్.లిఇంపాక్ట్ సబ్స్:లి రఘు శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మిన్జ్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్.




# ఉర్విల్ పటేల్ సునామీ బాదుడు.. 13 బంతుల్లోనే 50 రన్స్.. ఐపీఎల్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు సమం

**13 బంతుల్లో హాఫ్ సెంచరీతో ఉర్విల్ పటేల్ సంచలనం**

**ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన ఫిఫ్టీ రికార్డు సమం**

**సీఎస్కే తరఫున ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు**

**తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదిన తొలి ఐపీఎల్ బ్యాటర్‌గా రికార్డు**

**భావోద్వేగంతో తన ఇన్నింగ్స్‌ను తండ్రికి అంకితమిచ్చిన ఉర్విల్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) టాప్ ఆర్డర్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ సంచలనం సృష్టించాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన ఐపీఎల్ ఫిఫ్టీ రికార్డును సమం చేశాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు.ఈ మ్యాచ్‌లో ఉర్విల్ మొత్తం 23 బంతులు ఎదుర్కొని 8 సిక్సర్లు, 2 ఫోర్ల సహాయంతో 282.6 స్ట్రైక్ రేటుతో 65 పరుగులు చేశాడు. గతంలో 2023 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 13 బంతుల్లోనే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఉర్విల్ పటేల్ ఆ రికార్డును అందుకున్నాడు. అంతేకాకుండా, సీఎస్కే తరఫున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా కూడా సరికొత్త చరిత్ర సృష్టించాడు.సంజూ శాంసన్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన ఉర్విల్, ఆరంభం నుంచే లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అవేష్ ఖాన్ వేసిన ఓవర్లో మూడు సిక్సర్లు, ఆ తర్వాత దిగ్వేశ్ రాఠీ బౌలింగ్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. ముఖ్యంగా, ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ ఆడిన తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు.హాఫ్ సెంచరీ పూర్తి కాగానే ఉర్విల్ తన పాకెట్ నుంచి ఒక చిన్న నోట్‌ను తీసి “ఇది నీకోసం నాన్న” (ఁష్ట్రఱం ఱం టశీతీ ఎశీబ, ఋఝఁ) అని రాసి ఉన్న కాగితాన్ని ప్రదర్శించి తన ఇన్నింగ్స్‌ను తండ్రికి అంకితమిచ్చాడు. ఆ సమయంలో స్టేడియం మొత్తం “ఉర్విల్, ఉర్విల్” నినాదాలతో మార్మోగింది. ఉర్విల్ ఇన్నింగ్స్ సాయంతో పవర్‌ప్లేలో సీఎస్కే 97/1 స్కోరు చేసి, చెపాక్‌లో అత్యధిక పవర్‌ప్లే స్కోరు రికార్డును కూడా నెలకొల్పింది. చివరకు షాబాజ్ అహ్మద్ బౌలింగ్‌లో ఉర్విల్ ఔటైనప్పటికీ, సీఎస్కే భారీ స్కోరుకు పటిష్ఠమైన పునాది వేశాడు.



# భువనేశ్వర్ మ్యాజిక్.. ముంబై ఇండియన్స్ తడబాటు



**ఐపీఎల్ 2026లో భాగంగా ఆర్సీబీతో ముంబై ఇండియన్స్ మ్యాచ్**

**20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు చేసిన ముంబై**

**4 వికెట్లతో చెలరేగిన బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్**

**ముంబై ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ అర్ధ శతకం**

**బెంగళూరు విజయ లక్ష్యం 167 పరుగులు**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ (4/23) అద్భుత ప్రదర్శనతో ముంబై బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. తిలక్ వర్మ (57) అర్ధ శతకంతో రాణించాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా భువనేశ్వర్ కుమార్ తన పదునైన బౌలింగ్‌తో ముంబై టాపార్డర్‌ను కుప్పకూల్చాడు. ఓపెనర్ రోహిత్ శర్మ (22) దూకుడుగా ఆడినా, భువీ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. ఆ తర్వాతి బంతికే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (0) గోల్డెన్ డక్‌గా వెనుదిరగడంతో ముంబై 28 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ (47), తిలక్ వర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 82 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ధాటిగా ఆడుతున్న ధీర్‌ను రసిఖ్ సలామ్ దార్ ఔట్ చేయగా, అర్ధ శతకం పూర్తి చేసుకున్న తిలక్ వర్మను కూడా భువనేశ్వర్ పెవిలియన్ చేర్చాడు. దీంతో ముంబై భారీ స్కోరు ఆశలకు గండిపడింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్‌కు తోడుగా హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్, షెపర్డ్ తలో వికెట్ పడగొట్టారు.

# సొంతగడ్డపై సీఎస్కే సూపర్ ఛేజింగ్... బ్యాటింగ్ లో ఉర్విల్ పటేల్ హీరోయిజం

**చెపాక్‌లో లక్నోపై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం**

**204 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.2 ఓవర్లలోనే ఛేదించిన సీఎస్‌కే**

**23 బంతుల్లో 65 పరుగులతో ఉర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్**

**లక్నో తరఫున 33 బంతుల్లో 85 పరుగులు చేసిన జోష్ ఇంగ్లిస్**


**ఐదు వికెట్ల తేడాతో గెలిచి పాయింట్ల పట్టికలో ముందుకు దూసుకెళ్లిన చెన్నై**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో 204 పరుగుల భారీ లక్ష్యాన్ని చెన్నై జట్టు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నోకు ఓపెనర్ జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 85; 5 ఫోర్లు, 10 సిక్సర్లు) విధ్వంసకర ఆరంభాన్నిచ్చాడు. పవర్ ప్లేలోనే లక్నో స్కోరు 91 పరుగులకు చేరింది. అయితే ఇంగ్లిస్ ఔటైన తర్వాత లక్నో వరుసగా వికెట్లు కోల్పోయింది. చివర్లో షాబాజ్ అహ్మద్ (25 బంతుల్లో 43 నాటౌట్) రాణించడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు సాధించింది. చెన్నై బౌలర్లలో జేమీ ఓవర్టన్ 3 వికెట్లు పడగొట్టాడు.భారీ లక్ష్య ఛేదనలో చెన్నైకి శుభారంభం దక్కింది. సంజూ శాంసన్ (14 బంతుల్లో 28) మెరుపులు మెరిపించగా, అనంతరం క్రీజులోకి వచ్చిన ఉర్విల్ పటేల్ (23 బంతుల్లో 65; 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఐపీఎల్ రికార్డు సమం చేస్తూ, కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (28 బంతుల్లో 42) అతనికి చక్కటి సహకారం అందించాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయి కాస్త తడబడినట్టు కనిపించినా, చివర్లో శివమ్ దూబే (7 బంతుల్లో 15లి), ప్రశాంత్ వీర్ (12 బంతుల్లో 17లి) ప్రశాంతంగా ఆడి జట్టుకు విజయాన్ని అందించారు



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# పెద్ది ట్రైలర్ కు ముహూర్తం ఫిక్స్... సౌత్ లో కాదు, నార్త్ లో!




**భోపాల్‌లో గ్రాండ్‌గా 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈవెంట్**

**మే 16న జరగనున్న వేడుకలో ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్**

**రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న స్పోర్ట్స్ డ్రామా**

**ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న సినిమా విడుదల**

**క్రికెటర్‌గా, పహిల్వాన్‌గా రామ్ చరణ్ విభిన్న పాత్ర**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్ వెలువడింది. సినిమా ట్రైలర్‌ను మే 16న భోపాల్‌లో అత్యంత వైభవంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. హీరో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు దర్శకుడు బుచ్చి బాబు, నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, సుకుమార్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్ కబురు సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ క్రికెటర్, రెజ్లర్ (పహిల్వాన్) రెండు విభిన్న క్రీడలకు సంబంధించిన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి' పాట, టీజర్‌లో చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, పుట్టినరోజున విడుదల చేసిన 'పెద్ది పహల్వాన్' క్లిప్‌లో ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, కుస్తీ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతి హాసన్‌తో రామ్ చరణ్‌కు ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. 'పెద్ది' చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న విడుదల కానుంది. జూన్ 3న ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.

# ప్రేమకు లొంగిపోయిన 'రౌడీ జనార్ధన'.. విజయ్ పుట్టినరోజున ఇంట్రెస్టింగ్ పోస్టర్

విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రం 'రౌడీ జనార్ధన' నుంచి చిత్రబృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఈ స్టిల్ మరింత ఆసక్తిని పెంచింది. విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో విజయ్ దేవరకొండ వర్షంలో తడుస్తూ, చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉన్నారు. ఓ యువతి పాదాలను ఆయన తన ఛాతీపై ఉంచుకుని, రొమాంటిక్‌గా చూస్తూ కనిపించారు. చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. "ప్రపంచంతో పోరాడే మనిషి... కానీ ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు. మా రౌడీ జనార్ధన విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అని క్యాప్షన్ జోడించింది. 'రాజా వారు రాణి గారు' చిత్రంతో గుర్తింపు పొందిన రవికిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సరసన కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో విజయ్ దేవరకొండ సరికొత్త గెటప్, డైలాగ్ డెలివరీతో మాస్ అవతారంలో కనిపించి అంచనాలు పెంచేశారు. 1980ల కాలంలో తూర్పు గోదావరి జిల్లా నేపథ్యంలో సాగే ఈ కథను తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.





# 'ఫిదా'లో 'భానుమతి' పాత్ర కోసం ఆరు నెలల టైమ్ అడిగిన సాయి పల్లవి!

**'ఫిదా' ఆఫర్ వచ్చేసరికి జార్జియాలో ఎంబీబీఎస్ చదువుతున్న సాయి పల్లవి**

**సినిమా కోసం దర్శకుడు శేఖర్ కమ్ములను ఆరు నెలలు టైమ్ అడిగిన వైనం**

**తెలంగాణ యాస నేర్చుకుని, సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పుకున్న సాయి పల్లవి**

భానుమతి పాత్ర కోసం ఆమె డెడికేషన్ సినిమా విజయంలో కీలక పాత్ర

'ఫిదా' సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి సాయి పల్లవి. ఆమె పోషించిన భానుమతి పాత్ర ఎంతగా ఆకట్టుకుందో తెలిసిందే. అయితే, ఆ పాత్ర అంతగా పండటం వెనుక ఆమె అంకితభావం, పట్టుదల ఉన్నాయి. దర్శకుడు శేఖర్ కమ్ముల 'ఫిదా' కథతో సంప్రదించినప్పుడు, సాయి పల్లవి జార్జియాలో ఎంబీబీఎస్ చివరి దశలో ఉన్నారు. సినిమా చేయడానికి వెంటనే అంగీకరించినప్పటికీ, తన చదువు పూర్తి చేయడానికి ఆరు నెలల సమయం కావాలని దర్శకుడిని కోరారు. ఆమె నిబద్ధతను అర్థం చేసుకున్న శేఖర్ కమ్ముల అందుకు అంగీకరించారు. 2016లో డిగ్రీ పూర్తి చేసుకుని వచ్చిన సాయి పల్లవి, ఆ తర్వాత 'ఫిదా' కోసం సిద్ధమయ్యారు. తమిళనాడుకు చెందిన ఆమెకు తెలంగాణ యాసలో మాట్లాడటం పెద్ద సవాలుగా మారింది. సాధారణంగా ఇతర భాషా నటీమణులకు డబ్బింగ్ ఆర్టిస్టులు గాత్రదానం చేస్తారు. కానీ, సాయి పల్లవి తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల సహాయంతో తెలంగాణ యాసలోని నుడికారాలను, ఉచ్ఛారణను ఓపికగా నేర్చుకున్నారు. డబ్బింగ్ సమయంలో ఎన్నో తప్పులు చేసినా, పట్టుదలతో మళ్లీ మళ్లీ ప్రయత్నించి భానుమతి పాత్రకు ప్రాణం పోశారు. ఆమె సొంత గొంతుతో పలికిన సంభాషణలకు థియేటర్లలో విశేష స్పందన లభించింది. ఈ డెడికేషనే ఆమెను తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com